"అప్పుడు కొంత కాలం కాలేజీ కాంపస్ గగ్గోలు పెట్టింది. అది పోస్టు గ్రాడ్యుయేట్ లెబొరేటరీస్‌లో బర్నింగ్ టాపిక్. హాలుగోవింద కొరానా డి. ఎన్. ఎ. కి, దీనికి ఏం సంబంధం లేదు. అద్భుత భవిష్యత్తులో జీన్స్ రిపేర్ చెయ్యొచ్చని ఉద్ఘాటించారా. ఆ జెనిటిక్ ఇంజనీరింగుకి, దీనికి మైళ్ళ దూరం. ఏమిటని అడక్కండి. అడిగారా చెప్పినంత పని. అది విపులీకరించటానికి సరిగ్గా గంట పడుతుంది" అని చలపతి సిగరెట్ దమ్ము లాగి కుర్చీలో కూలబడి ఎక్స్పర్ట్‌లో జనావళి ముఖకవళికలు గమనించసాగాడు. వెంటనే ఏ పిచ్చాపాటి రాయుడో ప్రశ్న వేస్తాడు అని ఆశించిన చలపతిని భయం ఆవరించింది.

"మీరు దద్దమ్మలురా. అసలు గ్రేమేటరు బుర్రలో ఉండి ఛస్తేగా? కొత్త టాపిక్ తెలియదు. తెలుసుకుందామనే జిజ్ఞాస లేదు. కట్ట కట్టుకుని చావండి. ఇటీజ్ ఎ డాప్ షేమ్. హు కెన్ ఎక్స్‌ప్లెయిన్ జీన్స్ ఆఫ్ జానీ?" అని సభ మీదికి ప్రశ్న విసిరి ఆనందించసాగాడు.

బోటనీ స్కాలరు రామారావు చెయ్యెత్తి, "నాకు సరిగ్గా తెలియదు. అయినా, లాజికల్‌గా ఎనలైజ్ చేస్తాను. జీన్స్ అంటే మీ కందరికీ తెలిసిందే. జానీ కుక్క పేరులా ఉంది. దాని జీన్స్ మీద రిసెర్చి ఫైండింగ్‌కి 'జీన్స్ ఆఫ్ జానీ' అని పేరు పెట్టేసి ఉండచ్చు" అన్నాడు తాపీగా.

చలపతి "మై ఫుట్!" అని అరిచి రామారావు మీద కళ్ళతో అగ్నివర్షం కురిపించాడు. రామారావు క్రుంగి, కృశించి కుర్చీలో కుప్పలా కూలబడి పోయాడు.

చలపతి నోరు సిగరెట్టుకు అంగలార్చింది.

"సిగరెట్టు ఎవరి దగ్గర?" అని అరిచాడు.

"చార్‌మినార్ కావాలా?" అని శంకరం ముందుకు వచ్చాడు.

"డామిట్, మై బ్రాండ్ ఈజ్ పనామా" అన్నాడు చలపతి కీచిగా.

"ఒరేయ్, వీడు స్టాండర్డ్ పెంచే కాడు. ఓస్ అయితే పెంచకేం చస్తాడా!" అని నేపథ్యంలో వినిపించింది.

చలపతి అటువంటి విమర్శ్రాలు విని కష్టపెట్టుకోడు.

అప్పుడు ఎక్కడినుండో పనామా సిగరెట్టు వచ్చి చలపతి ముఖం మీద తగిలింది.

చలపతి సిగరెట్టు దానం చేసిన వాడి వైపు చూసి, "బ్రూట్స్, సిగరెట్ మానర్స్ కూడా లేవు. పాకెట్ ఆఫర్ చెయ్యాలని తెలియదు. ఒరేయ్, శంకరం, మాచెస్" అన్నాడు శంకరం వైపు దృష్టి తిప్పి.

శంకరం ముందుకి వచ్చి సిగరెట్ వెలిగించబోయాడు.

"నేను వెలిగించుకుంటానులే" అన్నాడు చలపతి విసుగ్గా.

"వచ్చేలేరా. నీ చేతులు కందిపోతాయి. నిన్ను నమ్మనని తెలుసు కదా!" అని సిగరెట్ వెలిగించి మాచెస్ జాగ్రత్తగా పాంటు జేబులో పెట్టేసుకున్నాడు.

అంతలో కెమిస్ట్రీ స్కాలరు శాస్త్రి "ఒరేయ్, చలపతి, సరిగ్గా రెండు నిమిషాలు టైమిస్తున్నారు. నువ్వు వెలగబెట్టేదేదో వెలగబెట్టు. లేకపోతే ఎక్కడి వాళ్ళు అక్కడికి వెళ్ళిపోతారు" అని బెదిరించాడు.


చలపతి కళ్ళలో భయం లీలగా కనుపించింది. ఇంతమంది మళ్ళీ దొరకరు. చలపతి ఈ ఛాన్స్ వదలలేదు.

అంతలో శంకరం "ఒరేయ్! శాస్త్రికి మేనర్స్ బొత్తిగా తెలియవు. నువ్వేమీ బాధపడకు. చాలామంది సినిమా ప్రయత్నాల్లో ఉన్నారు. ఆ విషయమేదో చప్పున కానీయ్" అన్నాడు అనునయంగా.

"గుడ్, థాంక్యూ, శంకరం! నీ కున్న సభ్యత అందరిలో ఉంటే ఎంత బాగుండును!" అన్నాడు.

అక్కడ ఇరవయి కళ్ళు శంకరాన్ని గునపాలతో పొడిచినట్లు చూశాయి. శంకరం మెల్లగా వెనక్కి జారుకున్నాడు.

చలపతి మిల్లు గొట్టంలో పొగవదిలి, "ఇది మన యూనివర్సిటీ కాంపస్‌లో జరిగిన విషయం. టు బి ప్రిసైజ్, రెండు సంవత్సరాల క్రితం కెమిస్ట్రీ డిపార్టుమెంటులో జరిగింది. మీకు కాలేజీ చరిత్ర అంటే అభిమానం లేదు. గంగిరెద్దుల్లా తల లాడించటం, పుస్తకాలు రుబ్బెయ్యటం. . ." అని దులిపెయ్యబోయి ప్రజల్లో అలజడి గ్రహించి తిరిగి "మన నాలుగు పక్కల జరుగుతున్న చరిత్ర గమనించాలోయ్. జానీ అంటే జానకిరామయ్యకు చిట్టిపేరు. జానకిరామయ్య ఉద్దండుడు, అఖండుడు. కాలేజీ రికార్డ్సు అన్నీ గజిబిజి చేసి రోల్ ఆఫ్ ఆనర్‌లో సగం స్పేస్ కొట్టేశాడు" అని ఆగాడు.



అప్పుడు అందరిలో కొంచెం ఇంటరెస్టు పుట్టుకొచ్చింది. జానకిరామయ్య సృష్టించిన రికార్డులు ఆకాశాన్ని అంటుకున్నాయి. స్టూడెంట్సు అతన్ని తిట్టుకోని రోజు లేదు.

"జానకిరామయ్య డాక్టరేటు పుచ్చుకునే ముందు ఒకసారి ఢిల్లీ వెళ్ళాడట. ఎప్పుడూ ఊరి పొలిమేరలు దాటని జానీ ఇంద్రలోకంలో ఉన్నట్టు ఫీలై, ఉన్న పది రోజుల్లో ఢిల్లీ అందచందాలు ఆకళింపు చేసుకొని కొత్త మనిషయి పోయి వచ్చాడట. అక్కడినుండి తిరిగి వచ్చిన జానకిరామయ్యను స్టాఫ్ స్టూడెంట్స్ అతన్ని నోరు బండి చక్రాలంత చేసుకొని చూడ నారంభించారట."

"కారణం?" పది కంఠాలు ప్రశ్నించాయి.

"జానీ జీన్స్ వేసుకోవటం ఆరంభించాడు" అన్నాడు చలపతి తాపీగా.

"ఏడిచినట్టుంది, పదండిరా. . ."

చలపతి కంగారుగా లేచి, "అమ్మమ్మా! ఆగండి. ఇది కథ ఆరంభం. జానీ ప్రగతిలోకి గుడ్డిగా దూకెయ్యలేదు. దానికి పెద్ద కథ ఉంది. జానీ మామూలు జీన్స్‌లో లేడు. సరిగ్గా అరడజను వెరైటీస్ తెచ్చాడు. కొన్ని స్ట్రెయిట్ జీన్స్, కొన్ని బెల్ బాట్స్, కొన్ని పాచ్‌వర్క్ చేసినవి, కొన్ని సీట్ రిపేయిర్ చేసినవి. దానితోబాటు డాకూ మంగల్ సింగ్ బెల్టు, హైట్ పెరగటానికి 'ఎలివేటర్' షూస్ టళ, టక లాడిస్తూ తిరుగుతుంటే ప్రజ విరగబడి చూసి



-కోలా మోహనరావు

ప్రొఫెసర్ రామశాస్త్రి ఎంత ఉపన్యాసం విన్నా జాన్ అట్లాంటి జీన్స్‌కి అడ్డు చెప్పటానికి వెనకాడారు. జాని లాంటి స్టూడెంట్ పుష్కరానికి ఒకడు దొరుకుతాడు. ఆయన పేరు క్లైకి తెచ్చే జాని విషయంలో ఏం చెయ్యాలో తోచక తర్జన భర్జన చేసుకొని చూసి, చూడనట్లు ఊరు కున్నారు. రీసెర్చి స్టూడెంట్స్ అంతా ఒకసారి జానిని పట్టుకొని అడిగేశారు. చూడండి, ఇంత మంచివారు, ఆదర్శ విద్యార్థి అయిన మీరు ఇలా అయిపోవటం ఏమీ బాగా లేదు అని వాపోయారు.

అప్పుడు జాని ప్రొఫెసర్ అనర్గళంగా ఒక లెక్చరు దంచేశాడట. సారాంశం ఇది: 'జీన్స్' చరిత్ర శతాబ్దం దాటి పోయిందట. జీన్స్ అసలు పేరు "లెవి" అట. అది సరిగ్గా 1850 లో వాడకం ఆరంభం అయిందట. దాని మెటీరియల్ మొదట కాన్వాస్ అట. తరవాత 'డెనిమ్'కి మారిందట. ఆ మెటీరియల్ మూడు వందల ముప్ఫయి మిలియన్ల స్క్వేర్ మీటర్స్ ప్రపంచంలో తయారవుతున్నదట. అయినప్పటికీ, లెంభై రెండు మిలియన్ల మీటర్లు షార్టేజ్ అట. అవి ఎనభై అయిదు దేశాల్లో అమ్ముడు పోతున్నాయట. అవి యాచకుడి నుండి మహారాజు వరకు వేసుకుంటున్నారట. అందుచేత ఆ చరిత్రను కాపాడతానని కంకణం కట్టుకుని కాంపస్‌లో ప్రవేశ పెట్టాడట.' అంతేకాదు, దానితో బాటు కేశ సంపదకూడా పెంచేస్తానని నిర్ణయించుకున్నాడట.

ఈ విజ్ఞానానికి ప్రణాళి ఉబ్బి తబ్బిబ్బయి యూనివర్సిటీ అంతా జీన్స్ వేసుకోవటం ఆరంభించారట. ప్రొఫెసర్ రామశాస్త్రి మాత్రం వచ్చి వెలక్కాయ గొంతులో పడ్డట్టు కొట్టుకు లాడుకు పోయారట. చివరికి ఓర్చుకోలేక ఒకసారి 'చూడు, జానకిరామయ్యా, నువ్వు నాకు కొడుకు లాంటి వాడివి. రీసెర్చి స్కాలర్‌వి. ఈ పోకలు మదిలిపోయి రీసెర్చిలో నిమ్మళించు. అందరికీ మార్గ దర్శిలాంటి వాడివి. ఇలా అయిపోవటం నా కేం నచ్చలేదు' అని నిరసన చూపించా రట.

'ఇది నా ప్రైవేట్ లైఫ్. అందులో మీరు జోక్యం కల్పించుకోవటం మంచిది కాదు. ఇది ప్రగతికి చిహ్నం. ఈ జీన్స్ వేసుకునే ఎంతోమంది చరిత్ర కెక్కారు. [illegible]రికాలో భూమి దున్నే వాడి దగ్గ ర్నుంచి ఇంగ్లండు రాజకుమారుడు దాకా ఇవే వేసుకుంటున్నారు. ఇది మధ్యతరగతి కుటుంబానికి అందుబాటులో ఉంది, మన్నిక ఉంది, అందం ఉంది. ఇందులో మీ అభ్యంతరం ఏమిటి? యూ కాంట్ షట్ మి వాట్ ఐ మస్ట్ హేవ్' అని కోపగించుకుంటున్నప్పటికీ రామశాస్త్రి గారు శిష్యుడ్ని, 'అది కాదోయ్. నువ్వు సన్యాసం చేసుకోలేదు. పైగా ఆ గడ్డం, మీసం, బుజాల దాకా జుట్టు . . .' అని నసిగారట.

'ఇవి సహజంగా భగవంతుడు ఇచ్చినవి సార్. ఐ వోంట్ టచ్ దెమ్' అని టకటక లాడించుకుంటూ వెళ్ళిపోయాడట.

రామశాస్త్రిగారు గుటకలు మింగించి, 'గుండు గొరిగించేద్దును కాని, తెలివిగల పిల్లగ' అని గుటకలు మ్రింగి వేశారట.

తరవాత అనుకోకుండా సంక్రాంతికి రామశాస్త్రిగారు రీసెర్చి స్కాలర్స్ని భోజనానికి పిలిచారట. తీరా జానకి రామయ్య ఆయన ఇంటికి వెళ్ళేటప్పటికి ఆయన అలా బజారు వెళ్ళారట. రామ శాస్త్రిగారి శ్రీమతి శారద తలుపు తీసి జానకిరామయ్యను పరిశీలనగా చూసి ధడాల్న తలుపు వేసుకుందట. జానకి రామయ్య మళ్ళీ బెల్ నొక్కాడట. ఈసారి శారదగారు వణికే చేతులతో తలుపు కొంచెం తీసి, 'ఎవరు కావాలి?' అని అడిగింది.

'రామశాస్త్రిగారు లేరాండి? నేను ఆయన స్టూడెంటుని' అన్నాడు.

ఆమె విస్తుపోయి నఖశిఖపర్యంతం మళ్ళీ చూసి, 'చూడు, ఆ పప్పులు ఇక్కడ ఉడకవు. ఏమయినా వేసుకు పోదామనుకుంటున్నావేమో, లోపల అడుగు పెడితే కాలు విరగ్గొడతాను' అంది.

బయట జనం వింతగా చూడ నారంభించారట. జానకిరామయ్య సిగ్గుపడి పోయి, 'నేను నిజంగా ఆయన స్టూడెం టుని. భోజనానికి పిలిచారు' అన్నాడు.

'ఓర్ని పిడి తల బ్రద్దలు కాను. అన్నీ కనిపెట్టి మరీ వచ్చాడు. ఆయన ఇంట్లో లేరనికూడా తెలుసున్నమాట. మా ఇంట్లో కుక్క ఉంది, జాగ్రత్త' అని బెదిరించింది.

జానకిరామయ్య ఓర్పు వహించి, 'ఇంటికి వచ్చిన వాళ్ళని ఇలా ఇన్‌సల్ట్ చెయ్యటం మంచిది కాదు' అని వార్నింగ్ ఇచ్చాడు.

'చూడు, మా ఆయనతో ముప్ఫయి రెండు సంవత్సరాలు కాపురం చేశాను. ఎవరికయినా అంగుళమన్నర వెంట్రుకలు పెరిగాయంటే వాడి ప్రాణం మీదికి వచ్చినమాటే. అటువంటిది ఇలాంటి వగటి వేషాలు సహిస్తారా! అసంభవం. చాలు, చాలు వేరే ఇల్లు చూసుకో' అని కసిరింది.

అంతలో వాళ్ళ అల్సేషియన్ కుక్క టైగర్ అరిగలార్చుకుంటూ పరుగెత్తు కొచ్చింది. జానకిరామయ్యను చూసి కాలభైరవుడిలా మారిపోయి భౌభౌ మంటూ చిందులు వేసి మీదికి ఎగిరింది. జానకిరామయ్య రాబోయే విపత్తు ఎరిగిన వాడై వెనక్కి తిరిగి మిల్కాసింగులా బజారు వైపు పరుగెత్తాడు. జానకి రామయ్య ముందు, టైగర్ వెనకాల ఉన్నటువంటి వార్డై బజారు మూడు సార్లు ప్రదక్షిణ అయిన తరవాత జానకి రామయ్య జావ కారిపోయి రోడ్డు మధ్యగా నిలువునా కూలిపోయాడు. జనం పరుగెత్తుకు వచ్చి రక్షించే లోపల జానకి రామయ్య జీన్స్ టైగర్ నోటిలో ముప్ఫయిఆరు పీలికలు అయిపోయింది. అట్లా వెళుతున్న రామశాస్త్రిగారు గుర్తుపట్టించి చూస్తూ ఉండిపోయా రట.

ఆయన చేరుకుని జానకిరామయ్యని హాస్పిటల్‌కి తీసుకు వెళ్ళి ఎడ్మిట్ చేయిం చారు. డాక్టర్లు గాయాలు కార్బాలిక్ ఆసిడ్‌తో కాల్చి, ఎ. టి. ఎస్. ఇంజెక్షన్ ఇచ్చారట. వాళ్ళు పిచ్చికుక్క అయి ఉంటే పద్నాలుగు ఇంజెక్షన్స్ ఇస్తామని ముచ్చట పడ్డారట కాని, రామశాస్త్రిగారు వాళ్ళకు ఆ ఛాన్స్ ఇవ్వలేదు.

తరవాత శారద కళ్ళ నీళ్ళు పెట్టుకుని 'చాలా తప్పయి పోయింది. అతను మీ స్టూడెంటు అని అనుకోలేదు. ఆ అబ్బాయిని మీరు అలా ఎందుకు తయారు చేశారు' అని మథనపడిపోయింది.

'నా ప్రారబ్ధం. ఇప్పుడు నీ పుణ్యమా అని కాంపస్ అంతా భోజనానికి పిలిచి కుక్కతో కరిపించాడని చెప్పుకుంటుంది. ఆ మాత్రం తెలివి తేటలుండక్కర్లేదూ? ఇప్పుడు నా పేరు రామశాస్త్రినుండి టైగర్ శాస్త్రిగా మారిపోయింది' అన్నాడు కోపంగా.

'మంచి పని జరిగింది. కుఱ పిల్లలు ఒక్క అంగుళంన్నర కన్నా ఎక్కువ



సంకేతం    చిత్రం— ఎస్. ప్రసాదరెడ్డి ( ఇచ్ఛాపురం )

# భావ కవికుల గురువుకు సాహితీపరుల నివాళి

తెలుగు సాహిత్యంలో అపూర్వమైన కవితారీతులను ముత్యాల ముగ్గులతో అలంకరించి, వెన్నెల దారాలతో చలువ పందిళ్ళు వేసిన కవితామూర్తి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు.

కవిత్వంలో అనేకమార్పులు వచ్చాయి; వస్తున్నాయి. దేశ కాల పరిస్థితులతో సాహిత్యమూ మారుతూ నడవక తప్పదు. భావ కవితను మల్లెపూల పరిమళాలతో, పాటలను మందార మకరందాలతో నింపి మనసుల నిండా వెన్నెల కురిపించిన భావ కవికుల గురువుగా తెలుగు దేశం నేడు శాస్త్రిగారిని సత్కరించి, స్వర్ణోత్సవం జరిగింది.

అందుకేనేమో శ్రీ శాస్త్రిగారి సన్మానాన్ని జరపడానికి సాహితీ ప్రియుడు శ్రీ పి. వి. రమణయ్యరాజా ముందు నిలిచి సన్మాన స్వర్ణోత్సవాన్ని చేపట్టారు.

శ్రీ టి. వి. కె. శాస్త్రి, ఆర్కేరావులు కార్యక్రమాన్ని పొందాగా నిర్వహించారు.

డాక్టర్ గోపాలరెడ్డిగారు అన్నట్లు కృష్ణశాస్త్రి కవితా హృదయం నిండా పరిమళాలు నవ్వుతాయి. వెన్నెల తరంగాలు దోబూచులాడతాయి.

ఇంతటి కవిని సత్కరించడం తెలుగు సాహిత్యాన్నే సన్మానించడం లాంటి దన్న మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు గారి మాటలు అక్షరాలా నిజం.

ఎందరి భావనలకో, కలాలకో కృష్ణశాస్త్రి కవిత ఒరవడి బాట అయి, భావ కవితోద్యమంలో సంపెంగలు గుబాళించాయి. భావ సాహితీవనంలో మల్లెలు సింగారాల శృంగారాలతో తెలుగు పాఠకలోకాన్ని మత్తెక్కించాయి.

ఎన్నో మార్గాలు వస్తున్నా, భావ కవితా ధోరణులు తెలుగు కవితలో విహాగడ తరగల్లా మనకు ప్రత్యక్షమయాయి.

ఒక్క మాటలో చెప్పాలంటే మద్రాసులో జరిగిన కృష్ణశాస్త్రి కవితా స్వర్ణోత్సవం తెలుగు భారతికి విజయోత్సవం అంటే న్యాయంగా ఉంటుంది.

ఈ సందర్భంలో వెలువరించిన సావనీర్‌లో శాస్త్రిగారి సాహితీ హృదయం ప్రత్యక్షం అవుతుంది.

తెలుగు సాహిత్యంలో కమ్మని కవితలు అల్లి భావకవిగా ప్రముఖ స్థానం సంపాదించిన వారు శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అని వారి కవితా స్వర్ణోత్సవ సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రభృతులు అభినందించారు.

వాణీ మహల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ అధ్యక్షులు శ్రీ బెజవాడ గోపాల రెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు శాస్త్రిగారి రచనలను కొనియాడారు.

కేంద్రమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి పంపిన సందేశాన్ని శ్రీ గోపాలరెడ్డి గారు చదివారు. సన్మానపత్రాన్ని శ్రీ కె. జగ్గయ్య చదివారు.

శ్రీ పి. వి. రమణయ్యరాజా స్వాగతం పలికారు.

జస్టిస్ రామప్రసాదరావు, శ్రీ రాజా ఆనందంగారలు శాస్త్రి దంపతులను శాలువలతో సత్కరించారు.

బ్రహ్మానందరెడ్డిగారు జలతారు దుప్పట్టా బహూకరించారు. శ్రీయుతులు దాశరథి, హనుమచ్ఛాస్త్రి, ఎస్. ఎస్. రెడ్డి, శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి కృష్ణకుమారి కృష్ణశాస్త్రిగారిని ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

సాయంత్రం ఇదే సందర్భంలో సంగీత కార్యక్రమం జరిగింది.

కృష్ణశాస్త్రి కవితాస్వర్ణోత్సవసంఘం వారు ప్రచురించిన సావనీర్‌ను విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు విడుదల చేశారు.

—ఎల్లోరా

---

జుట్టు పెరగ నిచ్చేవారు కాదు. మీ తెలివితేటలు ఏమైనట్టు? మీరు చెప్పే చదువులో సంస్కారం ఏది? కుర్రవాళ్ళని అలా బజారులో తయారు చేస్తున్నారని నా కేం తెలుసు! ఈ సారి మళ్ళీ అటు వంటి వాళ్ళని భోజనానికి పిలవండి, చెపుతాను. సాధువు లాంటి టైగర్‌కూడా ఇష్టపడటం లేదు. మీ రెలా ఓర్చుకున్నారు?' అని దులిపేసింది.

'అది కాదే. వాడు చాలా తెలివిగల వాడు. . .' అని నచ్చ చెప్పబోయారు.

'తెలివి తెల్లారినట్టే ఉంది' అని ఆమె విసవిస వెళ్ళిపోయింది.

ముప్ఫయిరెండేళ్ళ వైవాహిక జీవితంలో శారదకి అంత కోపం రావటం ఆయన ఎప్పుడూ చూడలేదు. జానకి రామయ్య విషయం పరిష్కరించాలని దృఢంగా సంకల్పించుకొని ఆలోచనలో మునిగిపోయారు. అంతలో మస్తిష్కంలో చటుక్కున లైటు వెలిగింది. ఆయన తృప్తిగా నవ్వుకున్నారు.

మర్నాడు కాలేజీకి వెళుతూనే నిర్మలను పిలిచారు. నిర్మల జానీ క్లాస్‌మేట్. నిర్మల కూర్చున్నాక, ''చూడమ్మా, నిన్న మా ఇంటి దగ్గర జరిగిన సంఘటన నాకు చాలా బాధ అనిపించింది. జానకి రామయ్య తెలివి గలవాడు అని నేను ఇంత వరకు చూసీ చూడనట్లు ఊరుకున్నాను. కాని, అతని శ్రేయస్సు కోసం జుట్టు, గడ్డం తీయించి వెయ్యాలి. అందుకు నీ సహాయం కావాలి' అన్నారు.

నిర్మల కంగారు పడిపోయింది. 'నేనా! ఈ విషయంలో ఆయనకు చాలా పట్టుదల. ఎవరి మాటా వినడు' అంది.

'అలా కాదు. నువ్వంటే వాడికి అభిమానం. నువ్వు చెబితే ఏమయినా చేస్తాడు.'

నిర్మల బుగ్గలు కెంపులయ్యాయి. సిగ్గుతో చూపులు క్రిందికి చూసింది. తరవాత మెల్లగా 'ప్రయత్నిస్తాను' అంది.

'గుడ్ గర్ల్! బెస్ట్ ఆఫ్ లక్!'

నిర్మల బయటికి జారుకుంది. జానీకి నచ్చచెప్పటం బ్రహ్మదేవుడికి కూడా సాధ్యం కాని పని. రామశాస్త్రిగారు తన మీద ఉంచిన గురి తప్పకూడదు. కర్తవ్యం ఆలోచిస్తూ జానీని వెతుక్కుంటూ బయలుదేరింది. జానీ లేబ్‌లో ఎక్స్‌పెరిమెంటులో మునిగి ఉన్నాడు.

'హే, జానీ! బోర్‌గా ఉంది. అలా కాంటీన్ వెళ్ళి కాఫీ తాగి వద్దాం' అంది నిర్మల.

జానీ కంగారులో చేతిలో ఉన్న టెస్ట్‌ట్యూబ్ వదిలేశాడు. తరవాత సంబాళించుకొని, 'విత్ ప్లెజర్'అన్నాడు.

ఇద్దరూ కాంటీన్ వైపు నడిచారు. ఆ తరవాత ఇద్దరు చిలకా గోరువంకల్లా తిరిగి కాంపస్‌లో టాపిక్ నంబర్ వన్ అయి కూర్చున్నారు.

ఒకసారి గెస్ట్ లెక్చరు వినటానికి నిర్మల, జానకిరామయ్య పక్క పక్కన కూర్చున్నారు. జానకిరామయ్య చాలా శ్రద్ధగా వింటున్నాడు. నిర్మల జానకి రామయ్యను పరీక్షగా చూసి, 'మీరు ఇలా కూర్చోండి' అని లేచి నించుంది.

జానీ ఆశ్చర్యపోయినా పక్క సీటు లోకి జరిగాడు. స్టూడెంట్సు పకపకలు, హర్షధ్వానాలు చేశారు.

లెక్చరు అయిపోయాక నిర్మల చాలా సీరియస్‌గా ఉండిపోయింది. జానీ నిర్మల వంక చూసి, 'చాలా మూడీగా ఉన్నారు' అన్నాడు.

నిర్మల క్షణం ఆలోచించి, 'నిజమే, మీ కెలా చెప్పాలో అర్థం కావటం లేదు. నేను సీటు ఎందుకు మార్చానో తెలుసా?' అని అడిగింది.

జానీ అయోమయంగా చూసి, 'తెలియదు, ఎందుకని?' అని అడిగాడు.

!చెపితే మీకు కోపం వస్తుంది. అయినా, చెప్పటమే మంచిది. మన వెనక సీత కూర్చుంది. చూశారుగా అది ఉత్త గడుగ్గాయి. మీ తలలో పేలు ఉన్నాయట. ఒకటే నవ్వు.'

'వా. . .ట్!' జానీ ఎగిరి గంతు వేశాడు.

నిర్మల మౌనంగా ఉండిపోయింది.

'అది అబద్ధం. నేను ఎంతో శ్రద్ధ తీసుకుంటాను. ఏం లేవు?' అని అరిచాడు.

'నేనూ అలా అనే అనుకున్నాను. కానీ,ఒక్కో తలకి చప్పున పేలు పట్టేస్తాయండి. నేను చెప్పటం మంచిదని చెప్పాను. కోపం లేదు కదూ' అంది బ్రతిమాలుతున్నట్లు.

'నో నో. కాని, ఇది ఇంపాజిబుల్.'

'అన్నట్టు మీరు హాస్టల్‌లో ఉంటున్నారు. ఎవరు చూడమన్నా చూడరు' అంది కింద పెదవిని పంటితో అదిమి పట్టి.

'నథింగ్ టు వర్రీ. దీనికి మందు ఉంది. నేను సాయంత్రం తయారు చేస్తాను. నేఫ్తలీన్ బాల్స్, కొబ్బరినూనె దివ్యంగా పని చేస్తుంది. మా అమ్మ అదే వాడుతుంది.'

'ఓ!' నిర్మల ముఖం నల్లబడిపోయింది. అయితే, భయం లేదు. పదండి, హోటల్‌లో కాఫీ సేవిద్దాం' అంది.

ఇద్దరు బృందావన్‌లోకి నడిచారు. కాఫీలు సేవిస్తూ ఇద్దరు మౌనంగా ఉండిపోయారు. నిర్మల ఆలోచిస్తూ ఉంది. వేసిన బ్రహ్మాస్త్రం గురి తప్పింది. వేరే ఉపాయం ఆలోచిస్తూ ఉండిపోయింది. తరవాత ఆమె కళ్ళు మిల మిల మెరిశాయి.

'అన్నట్టు మీకు తెలుసో, తెలియదో? మీరు జుట్టు పెంచే ముందు చాలా అందంగా ఉండేవారు' అంది నిర్మల కళ్ళు రెపరెప లాడిస్తూ.

జానీ నిర్మల వైపు ఆశ్చర్యంగా చూశాడు. అతని గుండె లయ తప్పింది.



ఎదురు చూపు

ఫోటో— జి. ఎస్. శేషగిరి ( కోయంబత్తూరు )

తరవాత 'ఓకే, లెటజ్ గో'! అన్నాడు సంతోషంగా.

మరునాడు జానీ చక్కగా క్రాపు చేయించుకుని వచ్చేటప్పటికి కెమిస్ట్రీ డిపార్ట్మెంటు కంగారు పడిపోయింది. ప్రొఫెసర్ స్మైగర్ శాస్త్రి (ఆయనకి ఆ పేరు నిలిచిపోయింది) కాఫీ పార్టీ ఎనౌన్స్‌చేశారు. నిర్మల అమందానందంలో మునిగిపోయింది'' అని అందరి ముఖాల్లోకి ప్రశ్నార్థకంగా చూశాడు చలపతి.

''చలపతీ! కథ చక్కగా అల్లావు. ఇది ఏ మాగజైన్ కైనా పంపించు'' అన్నాడు జగన్నాథం.

''కథ అంత చక్కగా అల్లటం వస్తే ఈ కారిడార్స్‌లో తిరగవలసిన ఖర్మ ఏమిటి! మీ రందరూ వేసుకున్నది జానీ ప్రవేశపెట్టిన జీన్స్ కదూ? ఇది వాస్తవిక కథ.''

''అవునవును. జానీ మా అన్నయ్య కదూ?'' అన్నాడు శంకరం.

''డోంట్ బి సిల్లీ! బావ అవుతాడు. నిర్మల మా అక్కయ్య.''

ప్రజ సంభ్రమాశ్చర్యాలతో మునిగిపోయింది. ★